# బీఆర్ఎస్‌లో చేరికల జోష్



గజ్వేల్ : మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కొడకండ్ల యువకులు

గజ్వేల్, నవంబర్ 24 : మండలంలోని కొడకండ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యులు కుక్కల యాదగిరి, తలారి రమేశ్‌తోపాటు ముదిరాజ్ కులస్తులు 50 మంది, ఇతర కులాలకు చెందిన 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధికార ప్రతినిధి పండరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారికి మంత్రి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అశోక్‌కుమార్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు రాజుగౌడ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు భాస్కర్, నాయకులు పండరి వేణు, మనోహర్‌రావు, మహ్మద్ అజీమ్, వెంకటయ్య, యూత్ కార్యదర్శి నారాయణరెడ్డి, దొడ్డి ముఖేశ్, చేబర్తి శేఖర్, మల్లికార్జున్, లింగయ్య పాల్గొన్నారు.

**బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక..**

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 24 : కుకునూరుపల్లి మండలం కోనాయిపల్లికి చెందిన 20 మంది నాయకులు రెండు రోజుల క్రితం బీజేపీలో చేరారు. సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని తెలుసుకొని వారంతా శుక్రవారం సర్పంచ్ మిట్టపల్లి వసంతరుషి సమక్షంలో తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ సర్పంచ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దున్నపోతుల సమ్మయ్య, రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ పిట్ల రాములు, ఉపసర్పంచ్ రాములు, కో-ఆప్షన్ మెంబర్ ఉపేందర్‌గౌడ్ పాల్గొన్నారు.



ప్రతాప్‌రెడ్డికి మద్దతు పత్రం అందజేస్తున్న ప్రైవేట్ బస్సు డ్రైవర్లు



ప్రతాప్‌రెడ్డికి సంతకాల పత్రాలను అందజేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

# సీఎం కేసీఆర్‌కు సంపూర్ణ మద్దతు

గజ్వేల్ అర్బన్, నవంబర్ 24 : గజ్వేల్ నియోజకవర్గ ట్యాక్సీ డ్రైవర్లంతా సీఎం కేసీఆర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. శుక్రవారం గజ్వేల్‌లోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో ట్యాక్సీ డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళం నిర్వహించారు. సమ్మేళనానికి ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణలో అందరికీ ఉపాధి లభిస్తున్నదన్నారు. రాష్ట్రంలో గతంలో కంటే వాహనాల సంఖ్య భారీగా పెరిగిందని, దీంతోపాటు ట్యాక్సీడ్రైవర్లకు డిమాండ్ పెరిగిందన్నారు. టాక్సీ డ్రైవర్లకు రూ.5 లక్షల ప్రమాద బీమా, ఐడెంటిటీ కార్డులు అందజేస్తామని చెప్పారు. అనంతరం టాక్సీ డ్రైవర్ల అసోసియేషన్ మద్దతు తెలుపుతూ డ్రైవర్లంతా సంతకాలతో కూడిన పత్రాలను ఎఫ్‌డీసీ చైర్మన్‌కు అందజేశారు. మరోవైపు గజ్వేల్‌లోని ప్రైవేట్ బస్సు డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలుపుతూ సంతకాలతో కూడిన పత్రాలను అందజేశారు. సమ్మేళనంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

**సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలిపిన కార్మికులు**

సీఎం కేసీఆర్ వెంటే మేముంటామని, అభివృద్ధి వైపే అడుగులు వేస్తామంటూ ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ భవన నిర్మాణ కార్మికులు తెలిపారు. కేసీఆర్‌కు భవన నిర్మాణ కార్మికులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిని కలిసి సంతకాలతో కూడిన పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పల్లెపహాడ్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు శనిగరం బాబు, ఉపాధ్యక్షుడు మన్నె కనకయ్య, వార్డు సభ్యుడు దువ్వల కనకయ్య పాల్గొన్నారు.

**బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు..**

ఆర్అండ్ఆర్ కాలనీ కిష్టాపూర్ గ్రామానికి చెందిన 50 మంది బీజేపీ బూత్ ఇన్‌చార్జిలు, యువకులు సర్పంచ్ దామరంచ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరినవారిలో బానోత్ నరేందర్, బింగి నరేశ్, నిమ్మ రాజు, రవి, ఆశల ప్రభాకర్, వెంకటేశ్, మహేందర్, రమేశ్, తిరుపతి, కథర్ సింగ్ ఉన్నారు.

**మృతుడి కుటుంబానికి పరామర్శ..**

ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్‌కు చెందిన వెంకటేశ్‌గౌడ్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మృతుడికి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఉపసర్పంచ్ లలితానాగరాజు, మాజీ జడ్పీటీసీ లక్ష్మీరాములు, మాజీ సర్పంచ్ మల్లేశంగౌడ్, నాయకులు ఉన్నారు.

**మళ్లీ కేసీఆర్ సారే వస్తడు..**

గజ్వేల్ అర్బన్, నవంబర్ 24 : అందరికీ మంచి చేస్తుండు.. అందుకే మళ్లీ కేసీఆరే వస్తడు సారూ.. ముఖ్యమంత్రిగా కేసీఆర్ వచ్చినంక జర బుడ్డ పనులు మిగిలినయి చేపియ్యిర్రి సారూ.. అంటూ ఆర్అండ్ఆర్ కాలనీ ఎర్రవల్లికి చెందిన వృద్ధురాళ్లు రామవ్వ, బాలవ్వ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో అన్నారు. శుక్రవారం గజ్వేల్ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ ఎర్రవల్లిలో సర్పంచ్ బాలమణీరాములుతో కలిసి ఎఫ్‌డీసీ చైర్మన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఎదురుగా వచ్చిన వృద్ధురాళ్లు రామవ్వ, బాలవ్వను ప్రతాప్‌రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. ఏమవ్వా.. ఓటు కేసీఆర్‌కే వేయాలని ప్రతాప్‌రెడ్డి అడిగారు. వారు మాట్లాడుతూ మళ్లీ కేసీఆరే వస్తడు సారూ... కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే మంచిగ పింఛన్ వస్తది. అన్నీ సౌలత్‌లు అయితాయి. జర కొందరికి చిన్న పనులు మిగిలినయంట ఊర్లె గవి జర్ర జేపియ్యండి సారూ.. మీ కడుపు సల్లగుండ అంటూ ప్రతాప్‌రెడ్డితో చెప్పారు. ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి నవ్వుతూ అవును అవ్వా.. మళ్లీ కేసీఆరే సీఎంగా అయితడు. మీ పిల్లలకు కేసీఆర్‌కే ఓటు వేయాలని చెప్పండి.



ఎర్రవల్లిలో వృద్ధులతో మాట్లాడుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

## జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

కొండపాక(కుకునూరుపల్లి)/వర్గల్, నవంబర్ 24 : కేసీఆర్ గెలుపును ఎవరూ ఆపలేరని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొండపాక మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవీ రవీందర్ ఆధ్వర్యంలో కుకునూరుపల్లి మండలం మెదినీపూర్‌లో సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వర్గల్ మండలం మాదారంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, సర్పంచ్ యుత్తి రామచంద్రంతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




కుకునూరుపల్లిలో ఉపాధి హామీ కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



దుద్దెడ కాశీనగర్‌లో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న నూనె కుమార్



వర్గల్ : మాదారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మెదినీపూర్‌లో ప్రచారం చేస్తున్న దేవీరవీందర్, నాయకులు

# కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి



గజ్వేల్‌లో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, పాతూరి సుధాకర్‌రెడ్డి

గజ్వేల్‌అర్బన్, నవంబర్ 24 : సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని, అందుకే మూడోసారి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి సీఎంను చేయాలని గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, ఎన్నికల ఇన్‌చార్జి పాతూరి సుధాకర్‌రెడ్డి, ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా ప్రజలను కోరారు. శుక్రవారం కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నేతి సంతోష్‌గుప్తా, బీఆర్ఎస్ నాయకులతో కలిసి వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధికి కేసీఆర్ చిరునామా అని, కేసీఆర్ గజ్వేల్‌కు ప్రాతినిథ్యం వహించడంతోనే వందేండ్ల అభివృద్ధి పదేండ్లలో జరిగిందన్నారు. ఇప్పుడు దేశమంతా గజ్వేల్ వైపు చూస్తున్నదంటే.. అందుకు కారణం కేసీఆరేనన్నారు. మరోవైపు గజ్వేల్‌లోని 2వ వార్డులో బూర్గుపల్లి సర్పంచ్ విజయ్‌వర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ బాలమణి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, నాయకులు సత్యనారాయణ, సంతోష్, ప్రభాకర్, భిక్షపతి, శ్రీనివాస్, సంతోష్, రవి, శ్రవణ్, విజయ్, వెంకటేశ్ పాల్గొన్నారు.



గజ్వేల్ : దుకాణాల్లో ప్రచారం చేస్తున్న ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా

# లక్ష మెజార్టీతో కేసీఆర్‌ను గెలిపించుకుందాం

**ఉస్మానియా, శాతవాహన యూనివర్సిటీల జేఏసీ చైర్మన్లు భాస్కర్, చైతన్య**

గజ్వేల్ అర్బన్, నవంబర్ 24 : గజ్వేల్, కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని ఉస్మానియా, శాతవాహన యూనివర్సిటీ జేఏసీల వ్యవస్థాపక చైర్మన్లు మాందాల భాస్కర్, చెన్నమల్ల చైతన్య అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేదని అబద్ధాలు మాట్లాడుతున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు స్వార్థ రాజకీయాలు చేస్తున్నారన్నారు. తెలంగాణలో 2017 డీఎస్సీతోపాటు గ్రూప్స్, కానిస్టేబుల్ తదితర లక్షా 60 వేల ఉద్యోగాలు ఇవ్వడంతోపాటు మరో 40 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేసిందన్నారు. విద్యార్థులతో మంత్రి కేటీఆర్ ఉద్యోగాలు ఎలా సాధించాలో చెప్పడాన్ని తప్పు పడుతున్న కాంగ్రెస్, తెలంగాణ జనసమితి లాంటి నాయకులు నిజాలు తెలుసుకోవాలన్నారు. 1100 రెసిడెన్షియల్ పాఠశాలలు, 40 కళాశాలలు, కేంద్ర సాయం లేకుండా మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసి ఎంతో మందికి ఉద్యోగాలు ఇచ్చారని చెప్పారు. లక్షలాది మంది గురుకులాల ద్వారా విద్యనభ్యనించి ఉన్నత విద్య చదివి పెద్ద కంపెనీల్లో ఉద్యోగాలు సాధించిన విషయాన్ని గుర్తుచేశారు. దోస్త్ ద్వారా నచ్చిన కోర్సులను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించడంతోపాటు హైదరాబాద్‌ను హై సెక్యూరిటీ జోన్‌గా మార్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధితోనే భూముల ధరలు పెరిగాయని, రైతులకు నేలకు తగ్గట్టుగా పంటల సాగు విధానాన్ని మార్చి ఆర్థిక లాభాలు పొందేలా చేశారని చెప్పారు. పరోక్షంగా రైతు కుటుంబాలపై ఆధారపడి ఎంతో మంది సంతోషంగా జీవిస్తున్నారని తెలిపారు. గజ్వేల్‌కు కేసీఆర్ ఎమ్మెల్యే కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని, కాబట్టి మరోసారి కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించి సీఎంను చేద్దామని పిలుపునిచ్చారు. సమావేశంలో విద్యార్థి జేఏసీ నాయకులు అరుణ్‌కుమార్, రాజశేఖర్, అశోక్, అభిలాష్, మాలమహానాడు రాష్ట్ర నాయకుడు తుమ్మ శ్రీనివాస్, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి శివకుమార్, కౌన్సిలర్ బొగ్గుల చందు, అంబేద్కర్ సంఘం నాయకులు గాలెంక నర్సింహులు, బీఆర్ఎస్వీ నాయకులు అయిల పవన్, గద్ద స్వామి, మన్నె ప్రభాకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్లు భాస్కర్, చైతన్య